ఉన్నత లక్ష్యం వైపు సాగాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్
- పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి దోస్తీ మీట్ పోటీలు
- విజేతలకు బహుమతులు ప్రదానం

తెలంగాణ చౌక్: వాలీబాల్ మొదటిస్థానంలో నిలిచిన రుద్రంగి టీమ్‌కు బహుమతి ప్రదానం చేస్తున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

తెలంగాణ చౌక్, జూలై 12: యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ.. ఉన్నత లక్ష్యం వైపు సాగాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దోస్తీ మీట్-2024 క్రీడా పోటీలకు హాజరై, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉంటుందని, వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరిస్తూ.. అదే స్ఫూర్తిని నిజజీవితంలో కొనసాగించాలన్నారు. మండల స్థాయిలో కబడ్డీలో 17 జట్లు, వాలీబాల్ 12 జట్లు పాల్గొన్నట్టు తెలిపారు. కబడ్డీలో వేములవాడ రూరల్, ఎల్లారెడ్డిపేట బీ టీమ్, ఎల్లారెడ్డిపేట ఏ టీమ్, వాలీబాల్ పోటీల్లో రుద్రంగి, ఎల్లారెడ్డిపేట బీ టీమ్, ఎల్లారెడ్డిపేట ఏ టీమ్‌లు మొదటి మూడు స్థానాల్లో నిలిచినట్లు వెల్లడించారు. ఇక్కడ ఏఎస్పీలు శేషాద్రినీరెడ్డి, చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

వేములవాడ, జూలై 12: పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ అధికారులను ఆదేశించారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, రిసెప్షన్ హాల్, జనరల్ డైరీ నమోదు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల్లో జాప్యం చేయకుండా బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ.. వారి సమస్యలను తీర్చాలని సూచించారు. నిత్యం పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరుగకుండా చూడాలని ఆదేశించారు. డయల్ 100కి కాల్ రాగానే వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. సైబర్ మోసాలు, గంజాయి తో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వేములవాడలో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ వాహనాల తనిఖీ చేపట్టాలన్నారు. మైనర్ వాహనాలు ఇవ్వడం, హెల్మెట్ లేకుండా బైక్‌లు నడపడం, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడిపితే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఆయన వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి, సీఐ వీరప్రసాద్, ఎస్ఐ అంజయ్య, సిబ్బంది ఉన్నారు.

- పెండింగ్ స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి
- విద్యార్థుల నినాదాలతో దద్దరిల్లిన సమీకృత కార్యాలయాల సముదాయం

ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయండి

సమీకృత కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కలెక్టరేట్, జూలై 12: ఉపకార వేతనాలు, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద అనిల్, మల్లారపు ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌ను ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించడంతో కలెక్టరేట్ దద్దరల్లింది. తర్వాత కలెక్టరేట్ వద్ద వారు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మంద అనిల్, మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ, విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్పా.. ట్రెజరీల నుంచి ఒక్క రూపాయి కూడా విడుదల చేయడం లేదన్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో వారి తల్లిదండ్రులు అప్పులు చేసి సర్టిఫికెట్లు తీసుకెళ్తున్నారని చెప్పారు. ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల కాకపోవడంతో చాలా మంది విద్యార్థులు చదువులకు స్వస్తి చెప్పి.. ప్రైవేట్ ఉద్యోగాల వైపు వెళ్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్, కుర్ర రాకేశ్, సహాయ కార్యదర్శి గుండెల్లి కళ్యాణ్, నేతలు అభిషేక్, సాత్విక్, శ్రీకాంత్, హేమంత్, అశోక్, అనిల్, నందు, అనూష, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ధర్నా ఉద్రిక్తత

ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ కోసం కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించగా ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్‌లను ఎస్ఎఫ్ఐ నాయకులు తోసుకుని కలెక్టరేట్‌లోకి చొచ్చుకువెళ్లే ప్రయ త్నం చేయగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటచేసుకున్నది.

భూమి కొన్న వ్యక్తి డబ్బులు ఇవ్వడంలేదని..

- పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యయత్నం

చందుర్తి, జూలై 12: భూమి కొనుగోలు చేసిన వ్యక్తి డబ్బు ఇవ్వడం లేదని మనస్తాపం చెందిన ఓ రైతు ఆత్మహత్యకు యత్నించిన ఘటన రామన్నపేటలో శుక్రవారం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. రామన్నపేట గ్రామానికి చెందిన దమ్మ దేవరాజు 24గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి రెండేండ్ల క్రితం రూ.10 లక్షలకు విక్రయించాడు. ఈ క్రమంలో సదరు వ్యక్తి రూ.4లక్షలు చెల్లించగా మిగతా రూ.6లక్షలు ఇవ్వాల్సి ఉన్నది. డబ్బుల విషయంలో పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ జరుగగా, పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లింది. అయినా డబ్బులు చెల్లించకపోవడంతో దేవరాజు మనస్తాపం చెంది పురుగుల మందు తాగాడు. స్థానికులు గమనించి వేములవాడ ఏరియా దవాఖానకు తరలించారు.

గ్రామ దేవతలకు జలాభిషేకం

- వానలు పడాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కనగర్తి గ్రామంలో బిందెలతో తరలివెళ్తున్న గ్రామస్తులు

వరుణదేవుడు కరుణించాలని.. సమృద్ధిగా వానలు పడాలని కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో హమాలీ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. కాలినడకన ఆలయాకి వెళ్లి గ్రామదేవతలకు జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి.. పాడిపంటతో అందరూ సల్లంగా ఉండేలా చూడాలని వేడుకున్నారు.
– కోనరావుపేట, జూలై 12

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కోనరావుపేట, జూలై 12: నాగారం గ్రామంలో జ్యోత్స్నకు ₹14,500, లక్ష్మికి ₹16,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా, స్థానిక నేతలు శుక్రవారం పంపిణీ చేశారు. అలాగే కోనరావుపేటలో పని అమృతవ్వకు ₹19,500, గడిపెల్లి గంగవ్వకు ₹9వేల విలువైన చెక్కులను దేవరకొండ నరసింహాచారి, మందాల లింబయ్య అందజేశారు. కాగా, సీఎంఆర్ఎఫ్‌కు బాధితులు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. ఇక్కడ సత్యం, రాంరెడ్డి, మల్లారెడ్డి, శంకర్, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

అమ్మవారు, పోతరాజుల వేషధారణలతో ఆలయానికి వెళ్తున్న విద్యార్థులు

బద్ది పోచమ్మకు ఘనంగా బోనాలు

- అమ్మవారు, పోతరాజుల వేషధారణలలో విద్యార్థులు

వేములవాడ టౌన్, జూలై 12: ఆషాఢ మాసం సందర్భంగా పట్టణంలోని వాగ్దేవి స్కూల్ విద్యార్థులు శుక్రవారం బద్ది పోచమ్మ అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు. అమ్మవారు, పోతరాజుల అలంకరణతో విద్యార్థులు అలరించారు. స్కూల్ నుంచి ఆలయానికి డప్పుచప్పుళ్ల మధ్య నెత్తిన బోనంతో ఆలయానికి వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ జీ పరశురాములు, స్కూల్ డైరెక్టర్స్ శ్రీనివాసచారి, బానోత్ శ్రీనివాస్, చర్లపెల్లి రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

జిల్లా ఇన్‌చార్జి ఎస్సీ అభివృద్ధి అధికారిగా ఎం విజయలక్ష్మి

విజయలక్ష్మిని సన్మానించి అభినందనలు తెలుపుతున్న సిబ్బంది

కలెక్టరేట్, జూలై 12: జిల్లా ఇన్‌చార్జి ఎస్సీ అభివృద్ధి అధికారిగా ఎం విజయలక్ష్మిని నియమిస్తూ కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఉత్తర్వులు జారీ చేశా రు. ఈడీ ఎస్సీ కార్పొరేషన్‌గా విధులు నిర్వహిస్తూ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వర్తించిన డాక్టర్ వినోద్‌కుమార్‌ను సొంత శాఖకు తిరిగి కేటాయించగా ఆయన జిల్లా నుంచి రిలీవ్ అయ్యారు. ఈ క్రమంలో జిల్లాలో ఎస్సీ శాఖ పరిపాలన సజావుగా జరిగేందుకు విజయలక్ష్మిని తాత్కాలిక ప్రాతిపదికన ఇన్‌చార్జి ఎస్సీ అభివృద్ధి అధికారిగా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మికి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

IN THE COURT OF HON'BLE PRL DISTRICT AND SESSIONS JUDGE AT SIRCILLA
E.A.NO. 14 OF 2024
IN
E.P.NO. 17 OF 2023
IN
M.V.O.P.NO. 66 OF 2018
BETWEEN:
1. Nampelli Pochavva
2. Nampelli Ramulu
3. Nampelli Srinivas
4. Dasarapu Laxmi
5. Vangapalli Kavitha ...Pet/Petitioners
And
1. Konda Sai Vastav
2. Choppadandi Venkateshwarlu
3. Gundla Amar ...Respondents/Respondents
To,
Konda Sai Vastav, s/o. Kumar, Age: 27 years, Occ: Driver of Car regd no. AP-11-5972, r/o. H.No. 12-8-87, Shiva Nagar, Sircilla town and mandal of Rajanna Sircilla Dist., presently residing at H.No. 2-3-4/1/A, Anantha Nagar, Sircilla town and mandal of Rajanna Sircilla Dist.
Take notice that the above named plaintiff filed suit against you and the suit is posted on: 30-07-2024 at 10-30 A.M for your appearance.
So, you must appear personally or through an advocate on said date and time before the above court failing which case will be decided in your absence.
" By order of the court "

లారీ బోల్తా

వేములవాడ రూరల్, జూలై 12: మర్రిపల్లి శివారులోని కోరుట్ల రహదారిపై లోడ్ తో వెళ్తున్న లారీ బోల్తా పడింది. నూతనం గా నిర్మిస్తున్న బిడ్జి పనులు కొనసాగుతుండగా తాత్కాలిక మట్టి రోడ్డు వల్ల లారీ ఒక వైపు వంగిపోయింది. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. లారీలో ఉన్న బస్తాలాను వేరే లారీలో లోడ్ చేసి తరలించారు.

నేడు వన మహోత్సవం

ఇల్లంతకుంట, జూలై 12: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంతోపాటు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఉదయం 10గంటలకు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్పీ అఖిల్‌మహాజన్ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

కౌన్సిలర్ కుమార్ కూతురిని ఆశీర్వదిస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు, కౌన్సిలర్లు

శుభకార్యానికి హాజరు

వేములవాడ, జూలై12: మున్సిపల్ కౌన్సిలర్ మారం కుమార్ కూతురు హాఫ్ సారీ వేడుక శుక్రవారం దువ్వాస్ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. ఈ వేడుకకు వేములవాడ బీఆర్ఎస్ నియోజవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇక్కడ ఆయన వెంట కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేశ్, సీనియర్ నాయకులు కొండ కనకయ్య, నర్సయ్య, ముద్రకొల వెంకటేశం, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు గోస్కుల రవి, వాసాల శ్రీనివాస్, నాయకులు మైలారం రాము, లింగం రాకేశ్, మంతె సందీప్ ఉన్నారు.

చెట్టు కొమ్మ తొలగించేందుకు వెళ్లి..

- ఒకరికి తీవ్రగాయాలు • దవాఖానలో చికిత్స పొందుతూ మృతి

వీర్నపల్లి, జూలై12: చెట్టు కొమ్మను తొలగించే క్రమంలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా, దవాఖానలో చికిత్సపొందుతూ మృతి చెందిన ఘటన వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామంలో శుక్రవారం చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. అడవిపదిరకు చెందిన గుర్రపు నర్సయ్య(48) వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. రెండు రోజుల క్రితం తన పొలంలో ఉన్న చెట్టుకొమ్మలు తొలగించడానికి వెళ్లాడు. కొమ్మలను లాగుతున్న క్రమంలో అతడి మోచేయి కడుపులో బలంగా తాకింది. అప్పటికే హెర్నియో సమస్యతో బాధపడుతున్న నర్సయ్య.. కడుపులో మోచేయి తాకడంతో అస్వస్థతకు గురయ్యా డు. వెంటనే కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ ఎడ్ల సాగర్ కోరారు.

మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లారెడ్డిపేట, జూలై 12: మహిళల సాధికారత కోసం అందించే మగ్గం శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాబార్డ్ డీడీఎం దిలీప్ తెలిపారు. శుక్రవారం లయన్స్ క్లబ్ కార్యాలయంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు స్టైఫండ్‌తోపాటు శిక్షణ సర్టిఫికెట్లు అందించారు. మరో బ్యాచ్‌కు అందించే శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాన్నారు. ఇక్కడ స్పందన ఫౌండేషన్ సీఈవో శోభారాణి, ఎంపీడీవో సత్తయ్య, ఆర్ఐ సంతోష్, ట్రెయినీలు చిట్టంపల్లి రేఖ, కొక్కు భవానీ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఎల్లారెడ్డిపేట, జూలై 12: ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీలో పారిశుధ్య, ఇతర సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో సత్తయ్యకు బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం వినతి పత్రం అందించారు. గ్రామం లోని సమస్యలు, నిలిచిపోయిన అభివృద్ధి పనుల గురించి ఎంపీడీవోకు వివరించారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎడ్ల సందీ ప్, యూత్ నాయకులు ముష్కం పవన్, చందనం శివకుమార్, నీలేశ్ ఉన్నారు.

కలెక్టర్ గొప్ప మనసు

- ఫిట్స్‌తో బాధపడుతున్న చిన్నారికి దగ్గరుండి చికిత్స • తప్పిన ప్రాణాపాయం

పోత్గల్‌లో ఎరువుల స్టాక్‌ను పరిశీలించి మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ముస్తాబాద్, జూలై 12: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గొప్ప మనసును చాటుకున్నారు. ఫిట్స్‌తో బాధపడుతున్న ఓ చిన్నారికి దగ్గరుండీ మరీ చికిత్స చేయించారు. వివరాల్లోకి వెళ్తే.. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం సోమార్‌పేట్‌కు చెందిన తిరుపతి- శైలజ దంపతులది పేదకుటుంబం. బతుకుదెరువు కోసం ముస్తాబాద్‌కు వచ్చి ఉంటున్నారు. అయితే వీరికి కూతురు అన్విత ఉంది. శుక్రవారం జ్వరంతో బాధపడుతూ ఫిట్స్ రాగా, తల్లి వెంటనే దగ్గరలో ఉన్న ఆర్ఎంపీ దగ్గరికి తీసుకెళ్లింది. పరిస్థితి బాగాలేదని, వెంటనే దవాఖానకు తీసుకెళ్లాలని సూచించడంతో శైలజ తన కూతురును ఎత్తుకొని ఏడుస్తూ రోడ్డు వెంట వెళ్తున్నది. అదే సమయంలో ముస్తాబాద్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయాన్ని తనిఖీ చేసి వస్తున్న కలెక్టర్, ఆమెను చూసి ఆగారు. ఏం జరిగిందని అడిగి తెలుసుకున్నారు. ఎదురుగానే ప్రైవేట్ హాస్పిటల్ ఉండగా, పాపను అక్కడికి తీసుకెళ్లాలని సూచించారు. వారి వెంటే కలెక్టర్ కూడా హాస్పిటల్‌కు వెళ్లారు. వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కాసేపు అక్కడే ఉండి వెళ్లిపోగా, పాపకు ప్రాణాపాయం తప్పింది. ఈ సందర్భంగా పాప కుటుంబం సభ్యులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందు ఆయన ముస్తాబాద్, పోత్గల్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాలను తనిఖీ చేశారు. ఇక్కడ డీసీహెచ్ఎస్ మురళీధర్‌రావు, వైద్యులు శ్రీనివాస్, సింధూజ, నర్సులు, డీపీవో భాస్కర్, ఏవో వెంకటేశ్, పీఏసీఎస్ సిబ్బంది ఉన్నారు.

ప్రేమ కథ విషాదాంతం

- ఒకే ఇంట్లో ఇద్దరి బలవన్మరణం • మూడు నెలల క్రితం చెల్లి.. నేడు అన్న
- పొరుగింటి అమ్మాయి, అబ్బాయితో ప్రేమాయణం
- కుటుంబ సభ్యుల మందలింపుతో ఇటీవల సోదరి నవ్య ఆత్మహత్య
- తాజాగా విబేధాలతో అన్న ప్రశాంత్ సూసైడ్
- ప్రియురాలి ఇంటి ఎదుట మృతదేహంతో నిరసన • నూకలమర్రిలో విషాదం

ప్రేమ విషాదాన్ని మిగిల్చింది. ఒకే కుటుంబంలోని అన్నాచెల్లెళ్లను పొట్టనబెట్టుకున్నది. పొరుగింటి అబ్బాయిని సోదరి, అదే ఇంట్లోని అమ్మాయిని సోదరుడు ప్రేమించడం, ఇది పెద్దలకు ఇష్టం లేకపోవడం ఆత్మహత్యలకు దారి తీసింది. మూడు నెలల కింద చెల్లెలు నవ్య ప్రాణాలు తీసుకోగా, ఆ తర్వాత జరిగిన పరిణామాలు, వచ్చిన విభేధాలతో అన్న ప్రశాంత్ ప్రేమ విఫలమైంది. తాజాగా అతను కూడా బలవన్మరణానికి పాల్పడగా, వేములవాడ మండలం నూకలమర్రి విషాదంలో మునిగిపోయింది.
- వేములవాడ రూరల్, జూలై 12

ప్రశాంత్ (ఫైల్)

వేములవాడ మండలం నూకలమర్రికి చెందిన పాలకుర్తి లింగయ్య, పద్మ దంపతులకు కొడుకు ప్రశాంత్ (22), కుతూరు నవ్య(20)ఉన్నారు. అయితే లింగయ్య ఇంటి పక్కనే ఉన్న నాగుల లింగయ్యకూ కొడుకు, కూతురు ఉన్నారు. ఇద్దరివీ పేద కుటుంబాలే. పక్కపక్క ఇండ్లు కావడంతో ఇరు కుటుంబాల పిల్లలు ప్రేమలో పడ్డారు. అయితే ప్రశాంత్ ఏడాది క్రితం ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లి, నాలుగు నెలల క్రితమే తిరిగి వచ్చాడు. చెల్లెలు నవ్య ప్రేమలో ఉండగానే, నర్సింగాపూర్ గ్రామం నుంచి మంచి సంబంధం రావడంతో వివాహం జరిపించాడు. అయితే పెండ్లయిన నెలకే నవ్య భర్త ఉద్యోగ రీత్యా సింగాపూర్ వెళ్లడంతో పుట్టింటికి చేరిన నవ్య మళ్లీ ప్రేమ వ్యవహారాన్ని కొనసాగించింది. గమనించిన అన్న ప్రశాంత్ మందలించడంతో నవ్య మనస్తాపం చెందింది. మూడు నెలల కింద ఆత్మహత్య చేసుకున్నది. ఆ తర్వాత జరిగిన పరిణామాలు, ఇరు కుటుంబాల మధ్య జరిగిన గొడవలతో ప్రశాంత్ ప్రేమ విఫలం కాగా, ఇద్దరి మధ్య విబేధాలు రావడంతో మనస్తాపం చెందాడు. ఈ నెల 5న చెల్లె తాగిన గడ్డి మందే ప్రశాంత్ కూడా తాగి తాగాడు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు.

మృతదేహంతో ధర్నా.. కేసు

ప్రశాంత్ మృతిచెందడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. ఉన్న ఇద్దరు పిల్లలూ సూసైడ్ చేసుకోవడంతో గుండెలవిసేలా రోదించారు. ఘటనపై కుటుంబసభ్యులు, బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రేయసి ఇంటి ముందు ప్రశాంత్ మృతదేహాన్ని వేసి ధర్నా చేశారు. అన్నా, చెల్లులు ఆత్మహత్యకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి అక్కడికి చేరుకొని కుటుంబ సభ్యులను నచ్చజెప్పారు. నాగుల లింగయ్య కుటుంబసభ్యులను అరెస్టు చేసి కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. ప్రశాంత్ మృతికి కారణమైన లింగయ్య కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసినట్టు వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి పేర్కొన్నారు. గతంలో నవ్య ఆత్మహత్య టైంలోనూ వీరిపై కేసు నమోదైనట్లు వివరించారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు /హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: 23 జులై 2024న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేదీ	స్థూల బరువు	నికర బరువు
1	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxx6640	మినిగ సుబ్బయ్య	57504	02 ఏప్రిల్ 24	16	14.25
2	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxx6474	బత్తుల రాజేందర్	122988	28 ఫిబ్రవరి 24	30.07	29.46
3	జగిత్యాల	xxxxxxxxxxx6500	దుంపేట గంగవ్వ	41922	07 జూన్ 24	11.6	11.3
4	జగిత్యాల	xxxxxxxxxxx1400	సబ్బినవేణి మహిపాల్	100221	22 జూన్ 24	23.9	23.5
5	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxxxx0786	నక్క నాగరాజు	49319	15 మార్చి 24	13.51	11.76
6	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxxxx2016	తాటిపల్లి బాబు	87033	07 జూన్ 24	19.88	19.28
7	పెద్దపల్లి	xxxxxxxxxxxxx2063	పల్లెర్ల సంతోష్ కుమార్	91928	15 మార్చి 24	23.65	22.04
8	రామగుండం	xxxxxxxxxxxxx4618	గంధం శ్రీనివాస్	43179	07 జూన్ 24	9.08	8.98

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య(సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.
అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

హత్య కేసులో ఒకరికి జీవితఖైదు

గాంధీచౌక్, జూలై 12: హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు విధిస్తూ సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత శుక్రవారం తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. తంగళ్లపల్లి మండలం రాళ్లపేటలో ఇలవేణి స్వప్నకు తనమరిది నవీన్ మధ్య తరుచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో 7 సెప్టెంబర్2020న ఇద్దరి మధ్య గొడవ జరిగింది. స్వప్నపై నవీన్ దాడి చేయగా ఆమె తండ్రి రాములు అడ్డుకున్నాడు. కోపోద్రిక్తుడైన నవీన్ పారతో రాములు తలపై కొట్టడంతో ఆయన చనిపోయాడు. స్వప్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నవీన్‌ను రిమాండ్‌కు తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కానిస్టేబుళ్లు నరేందర్, నవీన్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగరావు వాదించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నవీన్‌కి జీవితఖైదు విధిస్తూ తీర్పుచెప్పారు.

కొలువుదీరిన పీర్లు

రుద్రంగి, జూలై 12: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద గల పీర్ల చావిడిలో శుక్రవారం పీర్లు కొలువుదీరాయి. మొహరం సందర్భంగా పీర్లను భక్తి శ్రద్ధలతో శుభ్రపరిచి, అలంకారాలు చేసి చావిడిలో ఉంచి దూపదీపాలతో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు, చిన్నారులు పీర్లను దర్శించుకొని పూజలు చేశారు. ఊదు, బెల్లం, పుట్నాలు సమర్పించారు.

నాటిన మొక్కలను కాపాడాలి

వేములవాడ రూరల్, జూలై 12: వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను కాపాడాలని ఎస్ఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వేములవాడ రూరల్ మం డలం ఎదురుగట్లలో శుక్రవారం ఎక్సైజ్‌శాఖ, గీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటారు. ఈత మొక్కల ప్రాముఖ్యతను గురించి వివరించారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎస్ఐ కోరారు.